క్లుప్తంగా

నాణ్యమైన విత్తనాలు విక్రయించండి

● ఏఓ నీలిమ



శాంపిల్స్ సేకరిస్తున్న ఏఓ నీలిమ

పూసపాటిరేగ: డీలర్లు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని మండల వ్యవసాయాధికారి కె. నీలిమ ఆదేశించారు. మండలంలోని కుమిలిలో గల ఎరువుల దుకాణాన్ని శుక్రవారం ఆమె తనిఖీ చేసి శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు ముందుగా మొలక శాతం పరీక్షించిన తర్వాతే వినియోగించాలని సూచించారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించిన కొనుగోలు రశీదులను భద్రపరుచుకోవాలన్నారు. ఆమెతో పాటు వ్యవసాయశాఖ సహాయకులు, డీలర్లు ఉన్నారు.

భూగర్భ జలాల వృద్ధికి కృషి చేయాలి



గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పూసపాటిరేగ : భూగర్భ జలాలు పెంపొందించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పసపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. నాగేశ్వరరావు అన్నారు. ప్రపంచ నీటి వనరుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీటిని వృథా చేయరాదని సూచించారు. అలాగే నీటి ఆవశ్యకతను వివరించారు. అంతకుముందు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వలంటీర్లకు న్యాయం చేయాలి

నెల్లిమర్ల: వలంటీర్లను వెంటనే విధుల్లోకి తీసుకుని న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఇంతవరకు విశేష సేవలందించిన వలంటీర్లకు నూతన ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.

వ్యర్థ జలాలతో పంటలు నాశనం

పూసపాటిరేగ : మండలంలోని కొవ్వాడ అగ్రహారం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లేవుడ్ కంపెనీ నుంచి వస్తున్న వ్యర్థ జలాలతో పంటలు పాడవుతున్నాయని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు తహసీల్దార్ ప్రవల్లికప్రియను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. వ్యర్థ జలాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో రైతులు ఎస్.సోంబాబు, కోట్ల సత్యం, సురేష్, రాజినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నీటి నిల్వలు లేకుండా చర్యలు

నెల్లిమర్ల: ప్రతి ఒక్కరూ సమీప ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా మలేరియా నివారణ అధికారి వై. మణి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో ఆమె శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా నీటి నిల్వలను గుర్తించి ప్రజలకు పలు సూచనలు చేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి సురేష్, ,అర్బన్ ఫైలేరియా యూనిట్ ఇన్‌చార్జ్ ఎం. శ్రీనివాసరావు, ఫైలేరియా సిబ్బంది అరిపాక బాబూవిశ్వేశ్వరరావు,ఎస్ శ్రీనివాసరావు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు



దేవతామూర్తులకు అభిషేకాలు నిర్వహిస్తున్న అర్చకులు

విజయనగరం రూరల్: దుప్పాడ గంగానగర్‌లోని శ్రీక్షేత్రమ్‌లో కొలువైన అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరునికి శుక్రవారం పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. జ్యేష్ఠ మాస ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఉత్సవ మూర్తులకు దేవాలయ అర్చకులు చామర్తి రమేష్ ఆచార్యులు, శ్రీనివాస రమేష్ ఆచార్యులు పూజలు చేపట్టారు. కార్యక్రమంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

యోగానందం..

ఏకాగ్రతతో ఎంతటి జ్ఞానాన్ని అయినా సముపార్జించవచ్చు.. అయితే ఆ ఏకాగ్రత యోగాతోనే సాధ్యం.. ఒత్తిళ్లను దూరం చేస్తూ మానసిక ఆనందాన్ని, శారీరక దృఢత్వాన్నిచ్చే దివ్య ఔషధమే యోగా.. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని వాడవాడలా శుక్రవారం నిర్వహించారు. యోగా విశిష్టతను, కలిగే లాభాలను యోగా గురువులు, సాధకులు వివరించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, తదితర పలు చోట్ల జరిగిన అవగాహన సదస్సుల్లో యోగాతో మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని, ఏకాగ్రత పెరుగుతుందని, వ్యాధులు దరి చేరవని చెప్పారు. అలాగే విద్యార్థులు, సాధకులు వేసిన యోగాసనాలు ఆకట్టుకున్నాయి.

– విజయనగరం/నెల్లిమర్ల నెట్‌వర్క్



నెల్లిమర్ల రూరల్ : రామతీర్థం ఉన్నత పాఠశాలలో యోగా డే ఆకారంలో విద్యార్థులు



విజయనగరం: శ్రీసాయికృష్ణ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేస్తున్న సాధకులు



డెంకాడ: రఘుమండ ఉన్నత పాఠశాలలో యోగాసనంలో విద్యార్థులు



నెల్లిమర్ల రూరల్ : అలుగోలు ఉన్నత పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



నెల్లిమర్ల రూరల్: సెంచూరియన్‌లో యోగాసనాలు వేస్తున్న వీసీ పీకే మహంతి, విద్యార్థులు



విజయనగరం అర్బన్: సీతం ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల యోగా ప్రదర్శన



పూసపాటిరేగ: కుమిలిలో యోగాసనాల్లో మహిళలు



భోగాపురం: భోగాపురం సీహెచ్‌సీలో యోగాసనాలు వేస్తున్న వైద్య సిబ్బంది



నెల్లిమర్ల: డైట్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు



డెంకాడ: రఘుమండ ఉన్నత పాఠశాలలో యోగాసనాలు వేస్తున్న అభ్యాసకులు, విద్యార్థులు తదితరులు



పూసపాటిరేగ: పీహెచ్‌సీలో యోగా చేస్తున్న వైద్యాధికారి ప్రమీలాదేవి, తదితరులు



నెల్లిమర్ల: పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆసనాలు వేస్తున్న సిబ్బంది



డెంకాడ: పోలీస్‌స్టేషన్ ఆవరణలో యోగాసనం వేస్తున్న ఎస్సై కృష్ణమూర్తి, సిబ్బంది



విజయనగరం అర్బన్: యోగాసనాల ప్రదర్శనలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



విజయనగరం టౌన్: ఆసనం వేస్తున్న నిత్య దైవనామస్మరణ సేవా సమితి అధ్యక్షుడు శ్రీమన్నారాయణ స్వామీజీ

ఉపాధి పనులు కల్పించండి

డెంకాడ: తమకు ఉపాధి పనులు కల్పించాలని డి.కొల్లాం గ్రామానికి చెందిన ఉపాధి వేతనదారులు కోరారు. ఈ మేరకు ఎంపీడీఓ లవరాజును శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కలిసి సమస్య విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడు వారాలుగా ఉపాధి పనులు లేవన్నారు. గురువారం కూడా పని ఉందని చెబితే వెళ్లామని, తీరా వెళ్తే పని కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో ఎవరో ఇన్‌చార్జ్‌లు వస్తున్నారని, వారు సరిగా పనులు కల్పించలేకపోతున్నారని చెప్పారు. దీనికి ఎంపీడీఓ స్పందిస్తూ వీలైనంత త్వరలో పనులు కల్పిస్తామని తెలిపారు.



ఎంపీడీఓ లవరాజుతో మాట్లాడుతున డి.కొల్లాం మహిళలు

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన

నెల్లిమర్ల: ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులపై ఎన్‌డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం స్థానిక కేజీబీవీలో రెవెన్యూ, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల విద్యార్థులకు ప్రకృతి వైపరిత్యాలు, విపత్తులు సంభవించే సమయంలో ఎలా స్పందించాలి.. అనే అంశంపై విపత్తుల నిర్వహణ సంస్థ, అగ్నిమాపక శాఖ అధికారులు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్‌డీఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుశాంత్‌కుమార్ బెహరా మాట్లాడుతూ.. ప్రకృతి వైపరిత్యాలు సంభవించే సమయంలో నష్టాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రమాద పరిస్థితిల్లో ఉన్నవారికి మనోధైర్యాన్ని అందించి కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ విశాఖపట్నం సిబ్బంది, జిల్లా ఫైర్ ఆఫీసర్ సంతోష్‌కుమార్, సిబ్బంది, ఇన్‌చార్జ్ డీఈఓ గౌరీశంకర్, డిప్యూటీ తహసీల్దార్ డి.శైలజ, ఎంఈఓలు యూఎస్‌ఎన్ మూర్తి, విజయ్‌కుమార్, కేజీబీవీ ప్రత్యేకాధికారి బి.ఉమా, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు విపత్తులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

జరజాపుపేటలో అవగాహన ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్య సిబ్బంది

నెల్లిమర్ల: మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో వైద్యసిబ్బంది మలేరియాపై శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దోమలు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అర్బన్ సబ్ యూనిట్ అధికారి సురేష్, అర్బన్ ఫైలేరియా యూనిట్ ఇన్‌చార్జ్ ఎం. శ్రీనివాసరావు, ఫైలేరియా సిబ్బంది అరిపాక బాబూ విశ్వేశ్వరరావు, ఎస్. శ్రీనివాసరావు, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రేవళ్ల ఆదినారాయణ, ఉపాధ్యాయులు గంగాధర్, నడిపేన సూర్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సంతోషిమాతకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

విజయనగరం టౌన్: పట్టణంలోని మయూరి కూడలి సమీపంలో ఉన్న సంతోషిమాత ఆలయంలో అమ్మవారికి ఆలయ అర్చకుడు రమేష్ తివారీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించి, పసుపు, కుంకుమలను సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.